28 నుంచి ఉచిత యోగా సాధన శిబిరం

మల్కాజిగిరి, మే 26: ఉచిత యోగా సాధన శిబిరం నిర్వహిస్తున్నట్లు భారతీయ యోగా సంస్థాన్‌వారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28నుంచి జూన్ 1వరకు ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు యోగా సాధన ఉంటుందని తెలిపారు. ఈ శిబిరాన్ని మౌలాలిలోని దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది శిక్షణా కేంద్రం(జెడ్‌ఆర్‌టీఐ) లాన్స్ నందు నిర్వహించనున్నట్లు, సోమవారం సాయంత్రం వరకు తమ పేర్లను ఫోన్ నంబర్ 9246558399లో నమోదు చేసుకోవాలని కోరారు.

ప్రశాంతంగా జేఈఈ పరీక్ష

మేడ్చల్, మే 26 : మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన జేఈఈ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మేడ్చల్ పరిధిలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో నిర్వహించిన పరీక్షకు 250 మందికి గాను 245 మంది, సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో 600 మందికి 582 మంది విద్యార్థులు, సీఎంఆర్ ఐటీలో 235 మందికి గాను 227 మంది, గౌడవెల్లి పరిధిలోని హితం కళాశాలలో 160 మందికి 150 మంది విద్యార్థులు హాజరయ్యారు.

పరిశ్రమల సమస్యలు పరిష్కరించాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్, మే 26 : పరిశ్రమల సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. నియోజకవర్గంలోని పరిశ్రమల్లోని సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ ఆదివారం ఆయన.. తెలంగాణ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డిని కలిశారు. ఈమేరకు సమస్యలు పరిష్కరించేవిధంగా చూడాలని కోరారు. పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన తోడ్పాటు అందిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎండీ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మచ్చ బొల్లారం డివిజన్, లాలాషా బస్తీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన స్థానికులు

మల్కాజిగిరి, మే 26: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారం డివిజన్, లాలాషా బస్తీ, తుర్కపల్లిలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానికులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లవంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి ..నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు.కార్యక్రమంలో అతిక్‌పాషా, జావేద్, అఫ్జల్, సికిందర్, గౌసుద్దీన్, రషీద్, యాస్మిన్, ఇమ్రాన్, సాది క్, ఆజాం, కాజాపాషా, మంద శోభన్‌బాబు, దేవా, ఈశ్వర్, వినోద్, కిట్టు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన కలిగి ఉండాలి

డయాబెటీస్ ఎక్స్‌పో -2024 ప్రారంభోత్సవంలో మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ

డయాబెటీస్ ఎక్స్‌పో -2024 ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వీ రమణ, తదితరులు

కొండాపూర్, మే 26: మధుమేహంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి దరిచేరకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వచ్చాక పాటించాల్సిన నియమాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ అన్నారు. ఆదివారం డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ స్పెషాలిటీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఫిల్మ్‌నగర్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన డయాబెటీస్ ఎక్స్‌పో-2024కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధుమేహం వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తుందని, దేశంతోపాటు హైదరాబాద్ నగరంలో వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. యువత, చిన్న పిల్లలు సైతం మధుమేహం వ్యాధికి గురవుతున్నారని, మారుతున్న జీవన విధానాలు, ఆహారపు అలవాట్లు ప్రధాన కారణంగా మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ చైర్మన్ డాక్టర్ కే సతీశ్‌రెడ్డి, ప్రొఫెసర్ బీకే సహాయ్, డాక్టర్ వీ మోహన్, డాక్టర్ ఆర్ఎం అంజన తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి

ముషీరాబాద్, మే 26: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా ఆదివారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ రావి నారాయణరెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి పాల్గొని రావి నారాయణరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్రపోషించిన రావి నారాయణరెడ్డి ఎందరికో ఆదర్శంగా నిలిచిన గొప్ప సాయుధ పోరాట యోధుడని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య వ్యవస్థను అంతమొందించడానికి అలుపెరుగని పోరా టం చేశారని అన్నారు.

ఘనంగా దుర్గమ్మ బోనాలు

బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

మేడ్చల్, మే 26 : మేడ్చల్ పట్టణంలోని కుమ్మరిబస్తీ దుర్గమ్మ దేవాలయ బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ పునఃప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన బోనాల ఉత్సవంలో బస్తీకి చెందిన మహిళలు డప్పు చప్పుళ్ల, శివ సత్తుల శిగాల మధ్య ఊరేగింపుగా బోనాలను తీసుకువచ్చి.. అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారికి ఒడి బియ్యం, నైవేద్యాలను సమర్పించారు.

చర్లపల్లి, మే 26 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లిలో దుర్గమ్మ పండుగను కనుల పండుగగా నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయంను విద్యుత్ దీపాలతో సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. శనివారం అర్ధరాత్రి అమ్మవారికి స్థానికులు బోనాలను సమర్పించడంతో పాటు ఆదివారం ఉదయం తెల్లవారుజామున పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు లక్ష్మణ్‌నాయక్, సాలమ్మ, శంకర్‌నాయక్, రెడ్డినాయక్, భక్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఇంటర్ విద్యకోసం
చక్కటి వాతావరణంలో క్రమశిక్షణకు మారు పేరైన
నల్లమల్లారెడ్డి జూనియర్ కాలేజ్ లో
BiPC | M.P.C | M.E.C | C.E.C లో
చేరండి, మీ పిల్లలను చేర్పించండి
విశాలమైన భవనంలో చక్కటి క్లాస్‌రూమ్స్,ల్యాబ్స్,లైబ్రరి,ప్లేగ్రౌండ్స్
IIT / NEET / JEE మరియు EAPCET ల్లో కోచింగ్
డే-కం-రెసిడెన్షియల్
బాల బాలికలకు వేర్వేరు హాస్టళ్లు
ఘట్‌కేసర్ మరియు ఉప్పల్ ప్రాంతాలకు బస్ సౌకర్యం కలదు
NALLA MALLA REDDY JUNIOR COLLEGE
DIVYANAGAR College Code : 59369
Near Narapally at 16th KM from Hyderabad to Warangal Highway
Call: 8497999904/05, 9133377095/96

శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 పదవ తరగతి విద్యార్థులు 19 ఏండ్ల తర్వాత ఒకే వేదికపైకి వచ్చారు. ఆదివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ వేదికగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆ బ్యాచ్‌కు చెందిన 55 మంది పాల్గొన్నారు. ఆ నాటి మధుర స్మృతులను నెమరేసుకొని, ఆనందంగా గడిపారు. – శామీర్‌పేట

హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నాం..

చర్లపల్లి, మే 26 : రాజ్యాంగంలోని హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తాడూరి గగన్‌కుమార్, రహీంలు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 104వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అన్ని వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ కృషి చేశారని, విశ్వవిజ్ఞాని భారత రత్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదవాలనే ఉద్దేశంతో రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్ కలెక్టరేట్, మే 26 : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సబ్‌స్టేషన్‌లలో నిర్వహణ పనులు, వివిధ ఫీడర్ల పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించనున్న కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కామేశ్వర్‌రావు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎస్‌వీ నగర్, బాబూజీ, మామిండ్ల నారాయణ కాలనీలలో, అలాగే.. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉషోదయ, రేణుక ఎల్లమ్మ, ఎస్వీనగర్, పీఎంఆర్ ఎన్‌క్లేవ్, ఎస్ఎంహెచ్ ప్లాజా, వెంకటాద్రి, మామిండ్ల నారాయణ కాలనీ, వీఎస్ఎన్ గార్డెన్, బ్రహ్మయ్య, ఈశ్వరపురి, సాయి నివాస్‌నగర్, జీపీ, సాయిశుక్లా కాలనీ, కేకే గార్డెన్, సంగమిత్ర కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో..

దమ్మాయిగూడ మున్సిపాలిటీ 11కేవీ పీఎస్ రావు నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యు త్ సరఫరాలో అంతరాయం ఉంటుందని దమ్మాయిగూడ ఏఈ తెలిపారు. ప్రగతినగర్, వికాస్‌నగర్, వెంకటేశ్వరనగర్, సైలెంట్ ఎన్‌క్లేవ్, సఫరీ ఎన్‌క్లేవ్, స్నేహపురికాలనీ, పీఎస్‌రావు నగర్, బాల్‌రెడ్డినగర్‌లో విద్యుత్ ఉండదని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు లక్ష్మీనగర్, ఎంఎల్ఆర్ కాలనీ, సాయిశ్రీనివాస్ నగర్, అంజనాద్రినగర్, హరిహర ఎన్‌క్లేవ్, వీఆర్ఆర్ ఎన్‌క్లేవ్, ఎల్ఎస్ ఆర్, సీఎన్ఆర్, లక్ష్మిప్రసన్న కాలనీలు, వీఎంఎస్ హోమ్స్, లేక్‌వ్యూ కార్మిక నగర్, రేణుకనగర్, కాళోజీనగర్ కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ..

మేడ్చల్ కలెక్టరేట్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు మల్లారెడ్డి డీటీఆర్ ప్రాంతం, పోచంపల్లి ప్రభుత్వ పాఠశాల, హనుమాన్ దేవాలయం, టీ టైం వెనుకాల, మున్సిపాలిటీ కార్యాలయం, పోచంప ల్లి గ్రామం, గోల్డెన్‌ప్లాజా, ఎప్సీలాన్ విల్లాస్, భగవతి వెంచర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

హబ్సిగూడ సెక్షన్ పరిధిలో..

ఉప్పల్, మే 26 : విద్యుత్ మరమ్మతుల కారణంగా హబ్సిగూడ సెక్షన్ పరిధి, స్నేహపురికాలనీ ఫీడర్ పరిధిలోని స్నేహపురికాలనీ, వీఎస్‌టీకాలనీ, శ్రీనగర్, భవానీనగర్ స్ట్రీట్ నం. 3 నుంచి 5 వరకు ప్రాంతాల్లో సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, అదేవిధంగా 11 కేవీ హెచ్ఎంటీనగర్ ఫీడర్ పరిధిలోని హెచ్ఎంటీనగర్ రోడ్డు నం. 2 నుంచి 7 వరకు మధ్యాహ్నం 1నుంచి 2 వరకు విద్యుత్ ఉండదన్నారు.

ఉప్పల్ పరిధిలో....

విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ పరిధిలోని అన్నపూర్ణకాలనీ, బీరప్పగడ్డ, ఓల్డ్, న్యూ భరత్‌నగర్, శ్రీనగర్‌కాలనీ, కావేరినగర్, ధర్మపురికాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ సెక్షన్ ఏఈ నిఖిల్ తెలిపారు. చిలుకానగర్ ఫీడర్ పరిధిలోని గణేశ్‌నగర్, సెవన్‌హిల్స్‌కాలనీ, సాయి రాంనగర్, శ్రీనివాస హైట్స్, అపూర్వహైట్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1 నుంచి 2.30 వరకు విద్యుత్ ఉండదన్నారు. వీటితోపాటుగా ఆదర్శనగర్ ఫీడర్ పరిధిలోని సాయిరాంనగర్, ఆదర్వనగర్, వెంకటేశ్వకాలనీ, ఆనంద్‌నగర్, ఎంసీడోవెల్‌కాలనీ, న్యూహేమనగర్, పద్మావతికాలనీ, వెస్ట్ బాలాజీహిల్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి, మే 26: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని కల్యాణ్‌నగర్, కాకతీయనగర్, సంతోష్‌మానగర్, ఆర్‌కే నగర్, కృపానంద 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 నుంచి 12.30గంటల వరకు ఆర్‌కేహెచ్ కాలనీ, జీకే కాలనీ, సాయినగర్, సాయినాథ్‌పురం, చంద్రగిరికాలనీ, గంగపుత్రసంఘం కమ్యూనిటీ హాల్ పక్కలో, వినాయక్‌నగర్ బ్లాక్ 2,3, సంతోష్‌మానగర్ కాలనీల్లో.. అలాగే.. మధ్యాహ్నం 12.30 నుంచి 14.00గంటల వరకు రేణుకానగర్, వాజ్‌పేయినగర్, మధురా నగర్, శ్రీకాలనీ, కాకతీయనగర్ ఈస్ట్, నార్త్, కాకతీయనగర్ కాలనీ, ఆర్‌కే నగర్, చాణిక్యపురి కాలనీల్లో, అలాగే.. మధ్యాహ్నం 3.00 నుంచి 4.30గంటల వరకు వెస్ట్ ఆనంద్‌బాగ్, ఏడీఆర్ వెనకవైపు, కృపానంద అపార్టుమెంట్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

శామీర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ..

శామీర్‌పేట, మే 26 : శామీర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నల్సార్, ఎన్టీయూఆర్ ఫీడర్ల పరిధిలో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలవరకు తూంకుంట ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదు.

11కేవీ డెంటల్ కాలేజీ ఫీడర్‌లో ..

జవహర్‌నగర్, మే 26: 11కేవీ డెంటల్ కాలేజీ ఫీడర్ పరిధిలోని లక్ష్మీనగర్, సేవాలాల్‌తండా, ఆర్మీ డెంటల్ కాలేజీ, సీఎస్ఐ చర్చి మల్కారం, భగత్‌సింగ్‌కాలనీ, భాగ్యనగర్, మామిడితోట, కృష్ణపురి కాలనీ, గబ్బిలాల్‌పేట, శాంతినగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో ఉద యం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, అలాగే.. మహంకాళి ఫీడర్ పరిధిలోని శ్రీరామ్‌నగర్, జ్యోతికాలనీ, భజరంగ్‌నగర్, లివీస్ ఎన్‌క్లేవ్, సీపీఐ కాలనీ, రావినారాయణరెడ్డి కాలనీలలో మధ్యా హ్నం 3 నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని బాలాజీనగర్ విద్యుత్ ఏఈ ఎర్రన్న తెలిపారు.

ఆశ్రమంలో నలుగురు యువకులు అదృశ్యం

అదృశ్యమైన యువకులు(ఫైల్)

జవహర్‌నగర్, మే 26 : గుడ్ వే ఫౌండేషన్ ఆశ్రమంలో నలుగురు యువకులు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... దమ్మాయిగూడ, ఎల్ఎన్ఆర్‌కాలనీలో బోడ విజయ్ కుమార్ గుడ్ వే ఫౌండేషన్ నిర్వహిస్తున్నారు. మద్యం, డ్రగ్స్‌కు బానిసైన యువకులకు ఇక్కడ చికిత్సను అందిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు 15 రోజుల క్రితం మహ్మద్ అలీ(21), సయ్యద్ ఖలీల్(35), 45 రోజుల క్రితం అబుబాకర్(21), 3 నెలల క్రితం అబ్రార్ అలీ(26) ఆశ్రమంలో చేరారు. ప్రతిరోజు వీరికి మద్యపానానికి దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ, చైతన్యం చేస్తున్నారు. కాగా.. ఈ నలుగురు ఈ నెల 24న ఆశ్రమంలో ఎవరికి చెప్పకుండా కిచెన్ నుంచి బయటకు వెళ్ళిపోయి ఇంత వరకు రాలేదు. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం

కిరణ్మయి(ఫైల్)

జవహర్‌నగర్, మే 26: ఇంటి బయటకు వెళ్లిన మతిస్థిమితం లేని ఓ మహిళ అదృశ్యమైంది. జవహర్‌నగర్ సీఐ నాగరాజు వివరాల ప్రకారం... దమ్మాయిగూడ పీఎస్‌రావునగర్‌లో వీవీఎంఎం ప్రసాద్, కిరణ్మయి దంపతులు నివాసముంటున్నారు. కిరణ్మయి మానసిక సమస్యతో బాధపడుతుంది.. ఈ క్రమంలో ఈ నెల 25న బయటకు వెళ్లి రాలేదు. కుటుంబ సభ్యు ల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

గాలివాన బీభత్సం

- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కీసర-తిమ్మాయిపల్లి రోడ్డుపై అడ్డంగా కూలిన చెట్టును తొలగిస్తున్న వాహనదారులు

మేడ్చల్ కలెక్టరేట్, మే 26 : నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో ఆదివారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. రాంపల్లి, నాగారం, దమ్మాయిగూడ, కుందన్‌పల్లి, తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు రోడ్లపై పలు చోట్ల భారీ చెట్లతో పాటు విద్యుత్ స్తంభాలు పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. విద్యుత్, మున్సిపల్ అధికారులు ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు చేపట్టారు.

కీసర మండలంలో..

కీసర, మే 26 : కీసర మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండ ఉండగా.. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుని..గాలిదూమారంతో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో చెట్లు , విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. కీసర మండలం తిమ్మాయిపల్లిలో చెట్టు కూలి యాదాద్రి జిల్లా బొమ్మల రామారంకు చెందిన రాంరెడ్డి, ధనుంజయపై పడగా మృతి చెందారు. అలాగే కీసర మండల కేంద్రంతో పాటు పలు మార్గాల్లో చెట్లు కూలి రోడ్లపై అడ్డంగా పడిపోయాయి. విద్యుత్ తీగలు తెగిపోయి.. స్తంభాలు విరిగిపోయాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ఘట్‌కేసర్ మండలంలో..

ఘట్‌కేసర్,మే 26 : పోచారం, ఘట్‌కేసర్ మండల గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం వచ్చింది. ఒక్కసారిగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం దాదాపు 30 నిమిషాల పాటు పడటంతో పలు ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఘట్‌కేసర్ కుషాయిగూడ రోడ్డులో యంనంపేట్, ఎన్ఎఫ్‌సీ నగర్, కీసర-ఘట్‌కేసర్ రోడ్డులో కొండాపూర్ వద్ద రోడ్డు పక్కన ఉన్న చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుమీద పడ్డాయి. కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం విరిగిపడిన కొమ్మలను తొలగించడంతో వాహనాలు వెళ్లిపోయాయి. అలాగే ..పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు విద్యుత్ అధికారులు,సిబ్బంది చర్యలు చేపట్టారు.

కుందన్‌పల్లిలో నెలకొరిగిన విద్యుత్ స్తంభం

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ వద్ద రోడ్డు పై విరిగి పడిన చెట్టు

మౌలాలి , కైలాసగిరి ఫీడర్ పరిధిలో ..

కాప్రా, మే 26 : మౌలాలి సబ్‌స్టేషన్ 11కేవీ కైలాసగిరి ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లలో మరమ్మతులు, ట్రీకటింగ్ పనుల కారణంగా సోమవారం ఉదయం 11 నుంచి మ ధ్యాహ్నం 12.30 గంటల వరకు కైలాసగిరి, మంగాపురం కాలనీ, నవోదయనగర్, రాజీవ్‌నగర్, బక్షిగూడ, హెచ్‌బీకాలనీ ఫేజ్ 1, ఎంఐజీ, ఎల్ఐజీ, ఈడబ్ల్యూఎస్, ఇందిరానగర్ ఫేజ్ 1, లక్ష్మీనగర్ పార్ట్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు. అలాగే 11కేవీ గాయత్రీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటలవరకు ఓల్డ్ మౌలాలి, బహార్ ఫంక్షన్ హాల్, సాదుల్లానగర్, చందాబాగ్, జన చైతన్య హ్యాపీ హోమ్స్, ఏ1 హోటల్ వెనుకవైపు, కుషాయిగూడ బస్ డిపో, ఎస్‌పీనగర్ పార్ట్, గాయత్రీనగర్ పార్ట్, గ్రీన్‌హిల్స్ కాలనీ, పటేల్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

రామంతాపూర్ విశాల్ ఫీడర్ పరిధిలో..

రామంతాపూర్ : రామంతాపూర్ విశాల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12. 30 గంటల వరకు విశాల్ బిల్డింగ్, గంగా, యమునా, సరస్వతిబ్లాక్స్ గణేశ్‌నగ ర్,పాలిటెక్నికల్ పాత గేట్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

కాలనీలోని మురుగు నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, మే 26 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని హెచ్‌బీకాలనీ ఫేజ్-2లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై కాలనీవాసులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో మురుగు నీటిని పరిశీలించి జలమండలి, మున్సిపల్ అధికారుల సమన్వయంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటాచారి, సలహాదారుడు కొంపెల్లి మోహన్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, భువనచంద్ర, ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, కమిటీ సభ్యులు ఈశ్వర్‌రావు, పి. వెంకటేశం, రామచంద్రారెడ్డి, రమేశ్‌బాబు, మధుబాబు, సురేశ్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్ కాలనీ నూతన కమిటీ ..

బోడుప్పల్, మే 26 : బోడుప్పల్ మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బండ అంజయ్య యాదవ్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీ కమిటీహాల్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో కాలనీవాసులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, నరహరి, ప్రధాన కార్యదర్శిగా నర్సిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా రజనీకాంత్, కోశాధికారిగా ఉపేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాంచందర్, ఉపేందర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బెల్లి లలిత ఆశయాలను కొనసాగిద్దాం..

జవహర్‌నగర్, మే 26: తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన గొంతుతో ఊరూర తిరిగి ప్ర